RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 02 సంచిక - 54 పేజీలు - 04 వెల - 04/- శుక్రవారం 29 నవంబర్ 2024

## జార్ఖండ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

**14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సోరెన్**

**ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్**

**కార్యక్రమానికి హాజరైన కూటమి నేతలు**



నవంబర్ 28ఆంధ్ర ప్రగతి :
జార్ఖండ్ ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. దీంతో హేమంత్ సోరెన్ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఝార?ండ్ రాజధాని రాంచీలోని మొరహాబాద్ మైదానంలో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. మిగతాది 2లో...

# డ్రగ్స్ నియంత్రణకు 'ఈగల్'

**ఏర్పాటు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు**

**అమరావతిలో కేంద్ర కార్యాలయం, జిల్లాల్లో యూనిట్ కార్యాలయాల ఏర్పాటు**

**డ్రగ్స్ సరఫరా, నియంత్రణపై దర్యాప్తు చేయనున్న ఈగల్**




అమరావతి, నవంబర్ 28ఆంధ్ర ప్రగతి :
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణకు 'ఈగల్'ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈగల్‌కు సంబంధించి అమరావతిలో కేంద్ర కార్యాలయం, జిల్లాల్లో యూనిట్ కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. డ్రగ్స్ సరఫరా, రవాణా నియంత్రణపై ఈగల్ దర్యాప్తు చేయనుంది. ఈగల్ కోసం సిబ్బందిని డిప్యుటేషన్‌పై తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈగల్ ఫోర్స్‌లో చేరిన వారికి 30 శాతం ప్రత్యేక అలవెన్స్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.అలాగే, డ్రగ్స్ కేసుల విచారణను వేగవంతం చేసేందుకు 5 ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, తిరుపతిలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుపై హైకోర్టుకు నివేదించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈగల్ ఫోర్స్ కోసం రూ.8.59 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపింది.

## వివాదాలు లేకుండా టీటీడీ పాలన

**తిరుమలలో ఎన్నో మార్పులు వచ్చాయి**

**భక్తులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన దర్శనం**

**దేవాదాయశాఖ మంత్రి ఆనం**



అమరావతి, నవంబర్ 28ఆంధ్ర ప్రగతి : కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరుమలలో ఎన్నో మార్పులు వచ్చాయని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గతంలో సామాన్య భక్తులకు అనేక ఇబ్బందులు ఉండేవని... ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పిస్తున్నామని చెప్పారు. గతంలో తిరుమలలో ఎన్నో వివాదాలు ఉండేవని... ఇప్పుడు ఎలాంటి వివాదాలు లేకుండా టీటీడీ పాలన కొనసాగుతోందని ఆనం తెలిపారు. ప్రతి నెల తిరుమలకు వచ్చి భక్తుల సౌకర్యాలు మెరుగుపడ్డాయా? లేదా? అనేది పరిశీలిస్తున్నానని చెప్పారు. రాష్ట్రంలోని 5,400 ఆలయాలకు ధూప దీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచామని తెలిపారు. మఠాలు వ్యాపారాత్మక ధోరణిలో ఉంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చెప్పారు.

# తప్పుడు ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తా

**ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో నా పేరు ఎక్కడా లేదు**

**నాకు లంచం ఆఫర్ చేసినట్టు ఎక్కడైనా ఉందా**

**నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు**

**అదానీని చాలాసార్లు కలిశా..**

**చంద్రబాబు నాకు సన్మానం చేయాలి**

**రాష్ట్రంలో అదానీకి చాలా ప్రాజెక్ట్‌లు ఉన్నాయి**

**అదానీతో భేటీకి, విద్యుత్ ఒప్పందాలకు సంబంధం లేదు**

**నా పరువు ప్రతిష్టలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు**

**తప్పుడు ప్రచారం చేసిన వారికి లీగల్ నోటీసులు ఇస్తాం**

**అమెరికాలో పెట్టిన కేసు గురించి నాకు తెలియదు**

**బైడెన్ పేరు ఉంటే ఆయనను అడుగుతారా?**

**అదానీ వ్యవహారంపై వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వివరణ**

## అదానీ వ్యవహారంపై వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వివరణ



అమరావతి, నవంబర్ 28ఆంధ్ర ప్రగతి :
ఆంధ్రా రాజకీయాల్ని కుదిపేస్తున్న అదానీ వ్యవహారంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తొలిసారి స్పందించారు. తాడేపల్లి నివాసంలో మీడియాతో మాట్లాడిన జగన్.. చాలా అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో తన పేరు ఎక్కడా లేదని వివరించారు. తనకు లంచం ఆఫర్ చేసినట్టు ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అదానీని చాలాసార్లు కలిశా. రాష్ట్రంలో అదానీకి చాలా ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. అదానీతో భేటీకి, విద్యుత్ ఒప్పందాలకు సంబంధం లేదు. తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తా. నా పరువు ప్రతిష్ఠలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు. తప్పుడు ప్రచారం చేసిన వారికి లీగల్ నోటీసులు ఇస్తాం. మిగతాది 2లో...

## మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్?

**బీజేపీ వద్దే కీలక మంత్రి పదవులు!**

**శివసేనకు 12 మందికి మంత్రి పదవులు**

**అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9మంత్రి పదవులు**



ముంబై, నవంబర్ 28ఆంధ్ర ప్రగతి :
మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠంపై స్పష్టత వచ్చినట్లు తెలిసింది. బీజేపీ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్టు తెలుస్తున్నది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇక ముఖ్యమంత్రితోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు 12, అజిత్ పవార్ నేతృత్వంలోని మిగతాది 2లో...

## జర్నలిస్ట్ విజయ్ బాబుపై ఏపీ హైకోర్టు ఆగ్రహం... రూ.50 వేల జరిమానా

**సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని అరెస్ట్ చేస్తున్నారంటూ పిల్**

**రాజకీయ దురుద్దేశంతో పిల్ వేశారని ఏపీ హైకోర్టు సీరియస్**

**ఖరీదైన ఫోన్లు వాడే వారి తరపున పిల్ వేయడమేమిటని ప్రశ్న**

**ప్రజాప్రయోజన వ్యాజ్యం ఉద్దేశం విస్మరించారని ఆగ్రహం**




అమరావతి, నవంబర్ 28ఆంధ్ర ప్రగతి :
జర్నలిస్ట్ విజయ్ బాబుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనకు రూ.50 వేల జరిమానాను విధించింది. వైసీపీ హయాంలో ఆయన అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా పని చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని అరెస్ట్ చేస్తున్నారంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీరియస్ అయింది.ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ దురుద్దేశంతోనే ఈ పిటిషన్ వేశారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ రూ.50 వేల జరిమానాను విధించిందిమిగతాది 2లో...

## కడప ఎంపీ అవినాశ్ రెడ్డి పీఏ ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత



అమరావతి, నవంబర్ 28ఆంధ్ర ప్రగతి : వైసీపీ నేత, కడప లోక్ సభ సభ్యుడు అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కడప జిల్లా కోర్టు కొట్టివేసింది. అసభ్య పోస్టుల వ్యవహారంలో అరెస్టైన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం మేరకు పోలీసులు రాఘవరెడ్డిపై కేసు నమోదు చేశారు. పదహారు రోజులుగా రాఘవరెడ్డి పరారీలో ఉన్నాడు.దీంతో అరెస్ట్ భయంతో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సునీత, విజయమ్మపై వర్రా రవీందర్ రెడ్డితో రాఘవరెడ్డి అసభ్యకర పోస్టులు పెట్టించినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో చంద్రబాబు పాలన.!

**- రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**-విద్యతో పాటు స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యత.**
**-బీసీలను అణగదొక్కిన జగన్.**
**-జ్యోతీరావు పూలేకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘన నివాళులు.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28: మహాత్మా జ్యోతీరావు పూలే స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని, ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వెనుకబడిన తరగతుల వారికి రూ.39 వేల కోట్లపైగా నిధులు కేటాయించడమే ఇందుకు ఉదాహరణ అని, చంద్రబాబు రాకతో బీసీలకు మంచిరోజులు వచ్చాయని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా నంద్యాల స్థానిక పద్మావతి నగర్ దగ్గర ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందు వరుసలో ఉంటారన్నారు. అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన జ్యోతిరావు పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో మహిళోద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేసిన మహనీయుడన్నారు. ఆయన స్ఫూర్తితోనే అన్న ఎన్టీఆర్... టీడీపీని స్థాపించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములు చేశారన్నారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఎన్టీఆర్ బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబునాయుడు తన పాలనలో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బీసీలు ఆర్థికంగా బలపేతమయ్యేలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారిని జగన్ తీవ్రంగా, అన్ని రకాలుగా అణగదొక్కారని మంత్రి ఎన్ఎండి ఫరూక్ మండిపడ్డారు. ఒకవైపు బీసీ సబ్ ప్లాన్ నిధులు పట్టించడమే కాకుండా మరో వైపు బీసీ బిడ్డల చదువుకు విఘాతం కలిగేలా నిర్ణయాలు తీసుకున్నారన్నారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం ఎంజేపీ స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ తరవాత వచ్చిన 70 నుంచి 80 శాతం భవనాలను కూడా పూర్తిగా నిలిపేశారన్నారు. హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ బిల్లులను సైతం చెల్లించలేదన్నారు. జగన్ కు ప్రభుత్వ కార్యాలయాలకు రంగుల వేయడంపై ఉన్న శ్రద్ధ భవనాల నిర్మాణాలు పూర్తిచేయడంపై లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి ఫరూక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎన్ని కష్టాలైనా భరిస్తాం..!

**-సేవలను కొనసాగిస్తాం. -నాగిని రవిసింగారెడ్డి**





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28: పేదింటి మహిళలు శిల్పా కుటుంబంపైన4 చేపడుతున్న సేవాకార్యక్రమాలపై నమ్మకాన్ని ఉంచారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గత 14 సంవత్సరాలుగా నిరంతరాయంగా శిల్పా సేవాసమితి ఆధ్వర్యంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ను నిర్వహిస్తున్నామని, తమకు ఎన్ని కష్టాలు, నష్టాలు వచ్చినా పేదింటి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషిచేస్తామని శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయం ఆవరణంలో 200 మంది మహిళలకు 21 లక్షల61వేల విలువగల చెక్కులను బ్యాంక్ చైర్పర్సన్ చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ మాట్లాడుతూ... గత 14 సంవత్సరాల నుండి శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ను నిరంతరాయంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పేదింటి మహిళల ఆర్థిక చేయూతకు తాము ఎన్ని కష్టాలనైనా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు ముందుకు పోతున్నామన్నారు. రుణాలు తీసుకున్న మహిళలు క్రమం తప్పకుండా చెల్లించాలని, తోటి మహిళలకు సహకారం అందించాలని కోరారు. గెలిచినా ఓడినా శిల్పాకుటుంబం ఎప్పుడు ప్రజల ముందు ఉంటూ సేవలను అందిచడం జరుగుతుందని తెలిపారు. అందరు బాగుండాలని, అందులో ప్రతి ఒక్కరు ఉండాలని ఆకాంక్షించారు. భవిషత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, శిల్పాసేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలి..!

**-ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో కూడా ఉచిత విద్య అందించాలి. -మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏపీడబ్ల్యూజేయు.**

**-మంత్రి లోకేష్ గారితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.**
**-ఉచిత విద్య ప్రత్యేక జీవో ఇస్తాం.**
**-కోన శశిధర్ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి.**



ఆంధ్ర ప్రగతి అనంతపురం నవంబర్ 28:
రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టు పిల్లలందరికీ ఉచిత విద్య ఇవ్వాలని అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ లలో జర్నలిస్టు పిల్లలకు ప్రత్యేక కోట ఇవ్వాలని ఉచిత విద్యకు సంబంధించి ప్రత్యేక జీవో ప్రభుత్వం విడుదల చేయాలని జర్నలిస్టులకు ఉచిత విద్యను ఇచ్చి ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీడబ్ల్యూజేయు రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ జర్నలిస్టులతో మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గౌరవ నారా లోకేష్ తోను ప్రభుత్వ పెద్దలతోనూ చర్చించి వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించే విషయం తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు జర్నలిస్టు పిల్లలకు మంచి విద్యను అందించేందుకు విద్యాశాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని జర్నలిస్టులకు అండగా ఉంటామని కోన శశిధర్ అన్నారు.జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని సహకారం అందిస్తామని జర్నలిస్టులు అడుగుతున్నది న్యాయమైనదే అని కోన శశిధర్ అన్నారు.గతంలో తాను అనంతపురం జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్న సమయంలో మచ్చా రామలింగారెడ్డి నాయకత్వంలో అప్పట్లో వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకి అనంతపురం జిల్లాలో ఉచిత విద్యను ఇవ్వడం జరిగిందని జర్నలిస్టులకు గుర్తు చేశారు.

తాను కలెక్టర్ గా ఉండగా కొడిమి జర్నలిస్టు కాలనీలో కూడా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు సౌకర్యాలు ఇవ్వడం జరిగిందని రాష్ట్రంలో మొట్టమొదటి కాలనీ అనంతపురంలో ఉండడం అభినందనీయమని కోన శశిధర్ అన్నారు. జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్యకు సంబంధించి ఒక ప్రత్యేక జీవో ఇవ్వాలని మచ్చా రామలింగారెడ్డి కోరారు జీవో ఇవ్వడానికి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతామని ప్రత్యేక జీవో ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన కోన శశిధర్ తో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీడబ్ల్యూజేయు ప్రతినిధి బృందం జర్నలిస్టులకు సంబంధించిన అనేక అంశాల మీద చర్చించడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీడబ్ల్యూజేయు అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ను వర్కింగ్ జర్నలిస్టులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు విజయరాజు, వెంకటేశ్వర్లు, షాకీర్, రఘు, సాయి ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తా

(మొదటి పేజి తరువాయి)
పరువు నష్టం దావాలు వేయబోతున్నాం. అమెరికాలో పెట్టిన కేసు గురించి నాకు తెలియదు. బైడెన్ పేరు ఉంటే ఆయనను అడుగుతారా' అని జగన్ ప్రశ్నించారు. 'తక్కువ రేటుకు విద్యుత్ తీసుకొస్తే.. నన్ను పొగాల్సిందిపోయి.. నన్ను సన్మానించాల్సింది పోయి ఇవన్నీ అభాండాలు వేస్తున్నారు. 2.49 రూపాయలకు నేను కరెంట్ తీసుకొచ్చా. ధర్మం, న్యాయం ఉండాలి కదా.. మంచి చేసినోడి మీద రాళ్లు వేయడం ఏంటీ. ప్రభుత్వ ఖజానాకి భారం తగ్గించడం కూడా సంపద సృష్టే కదా?.. ఏమంటావ్ నారా చంద్రబాబు నాయుడు' అని జగన్ ప్రశ్నించారు. 'రాష్ట్రం తిరోగమనం వైపు పయనిస్తోంది. రెడ్‌బుక్ పాలనతో రాజ్యాంగానికి తూట్లు పొడిచారు. రాష్ట్రంలో లిక్కర్, ఇసుక స్కామ్‌లతో పాటు.. పేకాట క్లబ్బులే కనిపిస్తున్నాయి. కలెక్షన్ మెకానిజంతో మాఫియా నడుస్తోంది. ఆరోగ్యశ్రీలో రూ.2 వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. విద్యాదీవెన లేక డ్రాపౌట్లు పెరుగుతున్నాయి.' అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. వాలంటీర్లకి రెట్టింపు వేతనం ఇస్తానని హామీలిచ్చిన చంద్రబాబు.. గెలిచాక ఉన్న ఉద్యోగాలకే ఎసరుపెట్టేశారు. గ్రామాల్లోనే వందలాది సేవలు అందిస్తూ గ్రామ స్వరాజ్యం సాధించాం. ప్రజలకి వ్యయ ప్రయాసలు లేకుండా గుమ్మం ముందుకే ప్రభుత్వాన్ని తీసుకొచ్చాం. ఐదేళ్లు అభివృద్ధి దిశగా అడుగులు వేసిన రాష్ట్రం.. ఆరు నెలలుగా తిరోగమనం దిశగా వెళ్తోంది' అని జగన్ విమర్శించారు. 'గడప వద్దకే మెరుగైన వైద్యాన్ని తీసుకొచ్చి.. ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేశాం. డేట్ చెప్పి మరీ పథకాలు అందించాం. ఏ ఒక్కర్నీ విస్మరించకుండా నిష్పక్షపాతంగా అందించాం. ఐదేళ్లు ఆరోగ్యశ్రీతో పేదోళ్ల ఆరోగ్యానికి భద్రతతో పాటు భరోసాగా నిలిచాం. సాధ్యమేనా అని ఎగతాళి చేసిన వాళ్లు ముక్కున వేలేసుకునేలా చేశాం. కార్పొరేట్ స్కూళ్లకి సర్కారు బడి పోటీని ఇవ్వగలదా? అనే పరిస్థితులను నుంచి కార్పొరేట్ స్కూళ్లు అసూయపడేలా ఐదేళ్లలో సర్కారు బడుల్ని తీర్చిదిద్దాం' అని జగన్ వ్యాఖ్యానించారు.

## జార్ఖండ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

(మొదటి పేజి తరువాయి)
హేమంత్ సోరెన్ నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అతనిని అరెస్ట్ చేసింది. సీఎం పదవికి రాజీనామా చేసిన అతను ఐదు నెలల తర్వాత జైలు నుంచి విడుదలయ్యారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 81 స్థానాలు ఉండగా జేఎంఎం 34 చోట్ల విజయం సాధించింది. బీజేపీ 21, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 4, సీపీఐ(ఎంఎల్)(ఎల్) 2, ఏజేఎస్‌యూపీ, లోక్ జన శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్), జేఎల్‌కేఎం, జేడీయూ పార్టీలు ఒక్కో సీటు చొప్పున గెలిచాయి.

# మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్!?

(మొదటి పేజి తరువాయి)
ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. కాగా, ఈ విషయంలో బుధవారం శివసేన నేత ఏక్ నాథ్ షిండే కొంత స్పష్టతనిచ్చారు. మహాయుతి కూటమి నుంచి ఎవరిని సీఎంగా ఎంపిక చేయాలనే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కి కూటమి నేతలు అప్పగించారు. ప్రధాని మోదీ నిర్ణయమే ఫైనల్ అని, ఆ నిర్ణయాన్ని తామంతా అంగీకరిస్తామని ఏక్ నాథ్ షిండే చెప్పారు. ముంబైలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ ప్రధాని మోదీ తమ కుటుంబ పెద్ద అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ నాయకత్వం తనను అడ్డంకిగా భావించరాదని ఆయన అన్నారు. తన వల్ల మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు ఏదైనా సమస్య వస్తుందని ఎలాంటి సందేహం పెట్టుకోవద్దని, మీరు ఏ నిర్ణయం తీసుకున్నా ఆ నిర్ణయం తనకు ఆమోదయోగ్యమేనని ప్రధానికి చెప్పానని షిండే వెల్లడించారు. "నన్ను అడ్డంకిగా చూడొద్దని ప్రధాని మోదీకి, అమిత్ షాకు చెప్పాను. వారు ఏ నిర్ణయం తీసుకున్నా నేను కట్టుబడి ఉంటాను" అని చెప్పారు. మహారాష్ట్ర సీఎం పదవికి సంబంధించి బీజేపీ నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తమ పార్టీ మద్దతు ఇస్తుందని షిండే చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్ణయానికి తను, శివసేన కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. తాను సామాన్యుడిగానే పనిచేశానని, తనను తాను ఎప్పుడూ ముఖ్యమంత్రిగా భావించలేదని షిండే అన్నారు. తాను నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని, రాష్ట్ర ప్రజల బాధలు, కష్టాలను అర్థం చేసుకోగలనని, వారి కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని చెప్పారు. ఒక సీఎంగా శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాకరే, ప్రధాని మోదీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించానని చెప్పారు. "గత రెండున్నరేళ్లలో నేను చేసిన పనులతో చాలా సంతృప్తిగా ఉన్నాను. నేను కలత చెందే రకం కాదు. ప్రజల కోసం పోరాడే, పోరాడే వ్యక్తిని" అని ఆయన అన్నారు. ఏక్ నాథ్ షిండే బుధవారం మళ్లీ ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని మోదీ , అమిత్ షాలతో మహాకూటమి మిత్రపక్షాల సమావేశం కూడా జరగనుంది. కాగా, సీఎం పదవిపై ఏక్ నాథ్ షిండే వైఖరికి మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్ కులే కృతజ్ఞతలు తెలిపారు. "ఆయన ఎప్పుడూ కేంద్ర నాయకత్వాన్ని గౌరవించారు. పాటించారు. బీజేపీ కేంద్ర నాయకత్వం ఇచ్చిన ప్రతి సూచనను ఆయన పాటించారు. ఆయన నిజమైన మహాకూటమి నాయకుడిగా వ్యవహరించారు. అందుకు ఆయనకు ధన్యవాదాలు, అభినందనలు" అన్నారు.

# ఒక పోస్టుపై రాష్ట్ర వ్యాప్తంగా కేసులు పెడుతున్నారు

**ఒక విషయంపై ఇన్ని కేసులు పెట్టడం సమంజసం కాదు**
**ఏపీ హైకోర్టులో రామ్ గోపాల్ వర్మ మరో పిటిషన్**




అమరావతి, అమరావతి, నవంబర్ 28ఆంధ్ర ప్రగతి :
చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మార్ఫింగ్ ఫోటోలను షేర్ చేసిన కేసులో పోలీసు విచారణకు హాజరుకాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఏపీ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. ఎక్స్ లో తాను పెట్టిన పోస్టుపై అనేక కేసులు నమోదు చేస్తున్నారని... ఒక విషయంపై ఇన్ని కేసులు పెట్టడం సమంజసం కాదని పిటిషన్ లో ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదు చేస్తుండటం చట్ట విరుద్ధమని అన్నారు. ఇకపై కేసులు పెట్టకుండా ఆదేశాలు జారీ చేయాలని, ఇప్పటి వరకు నమోదైన కేసులను క్వాష్ చేయాలని హైకోర్టును కోరారు. మరోవైపు వర్మ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై హైకోర్టులో నిన్న విచారణ జరగాల్సి ఉంది. అయితే, ఆ పిటిషన్ విచారణకు రాలేదు. ఈరోజు వర్మ పిటిషన్ పై విచారణ జరిగే అవకాశం ఉంది. వర్మ కోసం పోలీసు బృందాలు గాలిస్తూనే ఉన్నాయి. విచారణకు హాజరుకాకుండా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వర్మపై పోలీసులు ఆగ్రహంతో ఉన్నారు. కాగా తాజాగా మరోసారి ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కోసం పోలీసులు వెతకడంపై ఆర్జీవీ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎక్కడికి పారిపోలేదన్నారు. ఒకవేళ తనను పోలీసులు అరెస్ట్ చేస్తే, జైల్లో కూర్చుని కథలు రాసుకుంటానని చెప్పుకొచ్చారు. అలాగే ఒంగోలు పోలీసులు తనను అరెస్టు చేయడానికి రాలేదన్నారు. వాళ్లు కనీసం తన ఆఫీస్‌లోకి కూడా రాలేదని తెలిపారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పలువురు తనకు ఫోన్ చేసి పరామర్శించడం చేస్తున్నారని, అది నచ్చకే ఫోన్ స్విచ్ఛాఫ్ చేశానని చెప్పుకొచ్చారు.

# జర్నలిస్ట్ విజయ్ బాబుపై ఏపీ హైకోర్టు ఆగ్రహం...

## రూ.50 వేల జరిమానా

(మొదటి పేజి తరువాయి)
నెల రోజుల్లో లీగల్ సర్వీసెస్ అథారిటీలో రూ.50 వేలు చెల్లించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మొత్తాన్ని దివ్యాంగుల సంరక్షణ కోసం వినియోగించాలని తెలిపింది. ఈ పిటిషన్ ద్వారా ప్రజాప్రయోజన వ్యాజ్యం ఉద్దేశాలను విస్మరించారని వ్యాఖ్యానించింది. అసలు తమ హక్కులు తెలియకుండా సోషల్ మీడియాలో పోస్టులు ఎలా పెడతారని ప్రశ్నించింది. సోషల్ మీడియా పోస్టులు పెట్టేవారు ఖరీదైన ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైజ్‌లు వాడుతున్నారని పేర్కొంది. ఇలాంటి వారి తరఫున పిల్ వేయాల్సిన అవసరమేమిటని ప్రశ్నించింది.సమాజంలో తమ బాధను చెప్పుకోలేని వారి కోసం వేయాల్సిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని రాజకీయ దురుద్దేశంతో వేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా వల్గర్ లాంగ్వేజ్ వాడుతున్నారని హైకోర్టు వెల్లడించింది. సోషల్ మీడియాను ఇష్టానుసారం వినియోగించుకుంటే న్యాయపరంగా అది నేరమేనని స్పష్టం చేసింది. కిరాయి మూకలుగా పని చేస్తూ సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిని శిక్షించాల్సిందేనని తేల్చి చెప్పింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 29 నవంబర్ 2024

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన సదస్సు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28: నేటి మానవ జీవంలో మనం ఎదుర్కొంటున్న ప్రధాన అర్యోగ్య సమస్య క్యాన్సర్. ఈక్యాన్సర్ పై అవగాహన ఉండటం తప్పనిసరి. ఈ సద్దుద్దేశంతో నంద్యాల రోటరీ క్లబ్ వారు బాల అకాడమీ విద్యాసంస్థ యందు క్యాన్సర్ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ గీతావాణి, మెడికల్ రేడియేషన్ యాంకాలజిస్ట్ డాక్టర్ సుస్మిత పాల్గొని మహిళలు ఎదుర్కొనే సర్వైకల్ క్యాన్సర్ పై అవగాహన, తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించ వలసిన నియమాలు, సలహాలు సూచనలు వ్యాక్సిన్ వివరాలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియజేసారు, ఈ సదస్సులో బాల అకాడమీ కరెస్పాండెంట్ ఎం జీవి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత,రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎన్.మోహన్ రెడ్డి , మాజీ అసిస్టెంట్ గవర్నర్ కైలాసనాద్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ %ం%.ప్రసాద్ రెడ్డి గ్రరు ముఖ్య అతిధులుగా పాల్గొని, వారి అమూల్యమైన సందేశాలను ఇవ్వడం జరిగింది.

## మహాత్మా, జ్యోతి రావు పూలె ఆశయాలకోసం పనిచెయాలి.



ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 28 మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా ఈరోజు పాణ్యం మండల కేంద్రం లో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల లో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం సభ నిర్వహించడం జరిగింది ఈ సభకు ఎన్ ఎస్ యు ఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిన ప్రతాప్ అధ్యక్షులు వహించారు. ఈ సభను ఉద్దేశించి సమాజ్ వాది పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ, ఉమ్మడి జిల్లాల సహాయ కార్యదర్శి కే అరుణ్ కుమార్ లు మాట్లాడుతూ మహాత్మా పూలె మనువాదం కు వ్య తిరేకంగా పోరాడి స్త్రీ ల హక్కులకు కోసం, బాలికలవిద్య కోసం మూఢనమ్మకాల కు వ్యతిరేకంగా పోరాడి స్త్రీ ల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు, అతి చిన్న వయస్సు లో సావిత్రి బాయి పూలె గారిని వివాహం చేసుకొని పెళ్లి తరువాత ఆమెకు విద్యను నేర్పించి బాలికలకోసం ప్రతేక పాఠశాలలు ఏర్పాటు చేసారు , సత్యశోదక్ సమాజ్ ను స్థాపించాడు కావున ప్రతి ఒక్కరు వీరి ఆశయాలను ఆదర్శం గా తీసుకొని పనిచేయాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో డిగ్రీ, ఇంటర్, అధ్యాపకులు, విద్యార్థి నాయకులు రాజు వేణు శ్రీరామ్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు నిర్వహిచాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:
ఏపీ రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నంద్యాల ఎన్నికలను ప్రజా స్వామ్య పద్దతి లో నిర్వహించాలని ఏపీ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం హక్కుల సంరక్షణ పోరాట సమితి కన్వీనర్ కేసి సుబ్బారాయుడు, రాజగోపాల్, షేక్ కాశీంవలి తోపాటు సభ్యుల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.ఈ విషయంపై గురువారం నంద్యాల రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ ఇస్మాల్ గారికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు ఈ సంఘంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని సీఐ కి వివరించారు.13సంవరాలైన ఎన్నికలు నిర్వహించడం లేదని వారు తెలిపారు. ఈ నెల 30వ తేదీన జరిగే జనరల్ బాడీ మీటింగులో సంఘకార్యకర్తలంతా ఒకే తాటిపైకివచ్చి ఎన్నికలు నిర్వహించేందుకు డిమాండు చేస్తామ్మన్నారు. ఎన్నికలు కుడా అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో జరగాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఆదాయ, వ్యాయాలపై ఆడిట్ చూపడం లేదని పేర్కొన్నారు. 30న జరిగే జనరల్ బాడీ సమావేశంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సీఐ ని కోరారు.సజావుగా జరుగని పక్షంలో సంఘం కార్యాలయం ముందు నిరసనతెలిపి స్థానిక మంత్రికి వినతి పత్రం సమర్పించి, పెద్దఎత్తున ధర్నా చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు.

## మహాత్మా జ్యోతీరావు పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.

**-ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:
భారత దేశంలో అంటరానితనం, కులవివక్షత నిర్మూలనకు, మహిళోద్ధరణకు కృషిచేసిన గొప్ప సామాజిక వేత్త మహాత్మా జ్యోతరావుపూలే జీవితాన్ని అందరు ఆదర్శంగా సూర్తిగా తీసుకోవాలని మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజాసమితి రాష్ట్ర అధ్యక్షులు పులికొండన్న పిలుపునిచ్చారు. గురువారం మహాత్మా జ్యోతీరావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని నంద్యాల పద్మావతినర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులికొండన్న, ఎంవీఆర్పీఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కుమార్,మండల గౌరవాధ్యక్షులు ఓబులేసు,మండల ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పరమేష్,జిల్లా కార్యదర్శి మల్లికార్జున,నాయకులు మళ్ళీ,ఆల్లగడ్డనేత పాల గజ్జల నాగన్న తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి పై విచారణ.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 28:
నంద్యాల జిల్లా, కోవెలకుంట్ల మండలం రేవనూరు హైస్కూల్ లో పనిచేయుచున్న బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు మరియు హిందీ టీచర్ కె. సతీష్ కుమార్ ను నిభందనలకు వ్యతిరేకంగా, కక్ష్యపూరితంగా, ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేసి, పాఠశాల రికార్డ్స్ మార్పిడి మరియు టాంపరింగ్ చేసి 05.11.2022 నుండి ఎస్.సి కులస్తుడైన హిందీ టీచర్ కె. సతీష్ కుమార్ సస్పెన్షన్ అలవెన్స్ నిలిపివేసి, హెచ్.ఎం రామచంద్రా రెడ్డి తన రెడ్డి సామజిక వర్గానికి చెందిన ముడియం సుధాకర్ రెడ్డికి నెలసరి జీతాల చెల్లించడంపై కర్నూలు డిఇఓ శామ్యూల్ పాల్ కు చేసిన పిర్యాదు మేరకు విచాణాధికారులుగా నియమితులైన అసిస్టెంట్ డైరెక్టర్ చౌడేశ్వరి, బెలగల్ ఎంఈఓ ఆదంభాష కర్నూలులో 30.11.2024న విచారణ ఉంటుందని నోటీసులు జారి చేసినట్లు కె. సతీష్ కుమార్ తెలిపారు.

## మహాత్మా జ్యోతీరావు పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి.

**-ఎమ్మెల్సీ ఇసాక్ బాష.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:
భారత దేశంలో అంటరానితనం, కులవివక్షత నిర్మూలనకు, మహిళోద్ధరణకు కృషిచేసిన గొప్ప సామాజిక వేత్త మహాత్మా జ్యోతరావుపూలే జీవితాన్ని అందరు ఆదర్శంగా సూర్తిగా తీసుకోవాలని నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్ బాష పిలుపునిచ్చారు. గురువారం మహాత్మా జ్యోతీరావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని నంద్యాల పద్మావతినర్ ఆర్చి వద్ద ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసిపి నాయకుడు కల్లూరు రామలింగారెడ్డి,కౌన్సిలర్లు పురందర్కుమార్,కలాం బాషా, ఆరిఫ్నయక్, మేస చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యులు సలాముల్లా, వైసీపీ నాయకులు అనీల్అమృతరాజ్, కాల్వనాగరాజు, మునయ్య, పార్థుడు, టీవీ రమణ, సోమశేఖర్రెడ్డి, జాకీర్ హుసేన్, చింత శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, కైప గోపాల్ రెడ్డి, దండే సుధాకర్, బాషా, కమ్మరిరాముడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ.... సామాజిక వేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన మహాత్మాజ్యోతీరావుపూలే తన జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని భారత దేశంలో అంటరానితనం రూపుమాపేందుకు అనేక కృషి చేశారని, ఎన్నో అవమానాలను, దాడులను ఎదుర్కొన్నారని వారి త్యాగాలు, పోరాటాల ఫలితాలను నేడు నిమ్నవర్గాలు, అనగారిణ వర్గాలు, బడుగు, బలహీనవర్గాలకు ఎంతో మేలు జరిగాయన్నారు. మహాత్మాజ్యోతీరావు పూలే అడుగు జాడల్లో నడిచిన ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే కూడా అనేక పోరాటాలను చేశారని, మహిళాభివృద్ధికి కృషిచేశారన్నారు. అనగారిణ వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు మార్గదర్శకులైన మహాత్మాజ్యోతీరావు త్యాగాలను మరువరాదని, వారి జీవితాలను ఆదర్శంగా సూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయండి

**-వారపు లక్ష్యం శత శాతం పూర్తి కావాలి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 28:
జిల్లాలో ప్రారంభించిన సిసి రోడ్ల నిర్మాణ పనుల పూర్తికి నాలుగు వారాలు మాత్రమే సమయం ఉందని నాణ్యత ప్రమాణాలు పాటించి మండలాల వారీగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసి రోడ్ల నిర్మాణ పనుల ప్రగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఈఈలు నాగరాజు, రఘురామిరెడ్డి, డిఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 1026 సిసి రోడ్ల నిర్మాణానికి గాను 255 రోడ్లు పూర్తి అయ్యాయని మిగిలిన 771 సీసీ రోడ్ల లక్ష్యాన్ని నాలుగు వారాలుగా విభజించుకొని వారపు లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 240 రోడ్లకు గాను 41 పూర్తయ్యాయని నిర్మాణంలో ఉన్న199 రోడ్లను డిసెంబర్ చివరి నాటికి క్యూరింగ్ తో సహా పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల నియోజకవర్గంలో 103 రోడ్లకు గాను 27 పూర్తయ్యాయని మిగిలిన 76 రోడ్లు, పాణ్యం నియోజకవర్గంలో 71 రోడ్లకు గాను 15 పూర్తయ్యాయని మిగిలిన 56 రోడ్లు, శ్రీశైలం నియోజకవర్గంలో 165 రోడ్లకు గాను 57 పూర్తయ్యాయని మిగిలిన 108 రోడ్లు, బనగానపల్లి నియోజకవర్గంలో 147 రోడ్లకు గాను 33 పూర్తయ్యాయని మిగిలిన 114 రోడ్లు, డోన్ నియోజకవర్గంలో 64 రోడ్లకు గాను 27 పూర్తయ్యాయని మిగిలిన 37 రోడ్లు, నందికొట్కూరు నియోజకవర్గంలో 236 రోడ్లకు గాను 55 పూర్తయ్యాయని మిగిలిన 181 రోడ్ల నిర్మాణాలను డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఏఈ, డీఈలను కలెక్టర్ ఆదేశించారు. గతవారం 158 సిసి రోడ్ల నిర్మాణాల లక్ష్యానికి గాను 123 పూర్తి చేశారని... ఈ వారం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. సిమెంట్, ఇసుక అందుబాటులో ఉండి చేయడానికి ఇబ్బంది ఏంటని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. పూర్తయిన రోడ్లను 21 రోజులకు తక్కువ గాకుండా క్యూరింగ్ చేయాలన్నారు. నిర్దేశించిన రోడ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు.

**-బీసీలకు మంచి రోజులొచ్చాయి. -నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 28:
బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతి లక్షంగా , బీసీల అభివృద్ధి లక్ష్యంగా జ్యోతిరావు పూలే పనిచేశారని అంటరానితన నిర్మూలన , మహిళల అభివృద్ధి లక్ష్యంగా జ్యోతిరావు పూలే గారు తమ సేవలను అందించారని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ కొనియాడారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నంద్యాల స్థానిక పద్మావతి నగర్ ఆర్చి దగ్గర ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంతో బీసీలకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 5 నెలల కాలంలోనే బీసీల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు. ఏపీ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో రూ.39 వేల కోట్లను సీఎం చంద్రబాబు కేటాయించారన్నారు. గత ప్రభుత్వం బీసీ బిడ్డలకు బకాయి పడిన డైట్, కాస్మోటిక్ బిల్లులు చెల్లించామన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజేపీ స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించామన్నారు. నూతనంగా ఎంజేపీ స్కూళ్ల నిర్మాణాలకు సీఎం చంద్రబాబు నిధులు కూడా మంజూరు చేశారన్నారు. మెగా డీఎస్సీకి సిద్ధమవుతున్న బీసీ అభ్యర్థుల కోసం బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో అన్ని జిల్లాలోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. త్వరలో ఆన్ లైన్ లోనూ ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభించనున్నట్లు ఎన్ఎండి ఫిరోజ్ వెల్లడించారు. సివిల్ సర్వీస్ పరీక్షలకు సిద్ధమయ్యే బీసీ అభ్యర్థుల కోసం త్వరలో శిక్షణా తరగతులు ప్రారంభించబోతున్నామన్నారు. బీసీ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఎంఎస్ఎంఈ, ఏపీ ఖాదీ గ్రామీణ బోర్డు ద్వారా యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతో పాటు బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు కూడా అందించనున్నట్లు ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. బీసీ అభ్యున్నతి కోసం ఒక వైపు విద్యకు, మరోవైపు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి శిక్షణ, ఇంకో వైపు ఆర్థిక చేయూత కలిగేలా స్వయం ఉపాధి పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, త్రిలింగేశ్వర్ రెడ్డి , షేక్ మున్నా ఇసుక చాంద్ , నాగేశ్వరరావు దస్తగిరి , సుధాకర్ , కాజా , మధు సాయి , హుస్సేన్ మరియు పలువురు బీసీ నాయకులు మరియు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలె వర్ధంతి కార్యక్రమము.

**జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిచిన నంద్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 28:
మహాత్మ జ్యోతిరావు పూలె" 134వ "వర్ధంతి" కార్యక్రమమును ఏపీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు – ఏఐసీసీ సభ్యులు శ్రీ జెంగిటి లక్ష్మీనరసింహ యాదవ్ సూచన మేరకు,ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు మాట్లాడుతూ
అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే .నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే దంపతులు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించారు.. ఆధునిక విద్య ద్వారానే బానిసత్వం నుండి విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు గులాం గిరి అనే గ్రంథాన్ని రాసి బడుగు బలహీన వర్గాలకు అంకితం చేశాడు సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు ఆమె పేరు జీవితమంతా మహిళల కోసం త్యాగం చేసిన శిరోమణి. మహాత్మ జ్యోతిరావు పూలే పోరాటం వల్ల ఈరోజు బీసీలు రిజర్వేషన్లు పొందుతున్నారు భారతదేశంలో 60 శాతం ఉన్న బీసీలకు కులగనన బీసీలకు ఎమ్మెల్యేలు ఎంపీలు రిజర్వేషన్లపై పోరాటం చేయాలని బీసీలకు 60 శాతం రిజర్వేషన్ కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఓ కొట్టు వాసు , మైనార్టీ నాయకులు నూర్ భాష తదితర నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# తిరుమల తరహాలో శ్రీశైల క్షేత్రం అభివృద్ధి..!

**-మాస్టర్ ప్లాన్ కు అవసరమయ్యే నివేదికలు ఇవ్వండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 28:
తిరుమల క్షేత్ర తరహాలోనే శ్రీశైల మహా క్షేత్రాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు సమగ్ర వివరాలతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో శ్రీశైల మహా క్షేత్ర అభివృద్ధిపై జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, శ్రీశైలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, ఆత్మకూరు డిఎఫ్ఓ సాయిబాబా, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, సర్వే ల్యాండ్ ఏడి జయరాజు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకరంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్న నేపథ్యంలో శ్రీశైలం మహా క్షేత్రాన్ని తిరుమల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించి నివేదికలు పంపాలని గత సోమవారం ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన దేవాదాయ, పర్యాటక, ఆర్ అండ్ బీ మంత్రుల



కమిటీ సమావేశంలో నిర్దేశించారన్నారు. ఈ మేరకు జిల్లాలో శ్రీశైల మహా క్షేత్ర అభివృద్ధికి సంబంధించి సమగ్ర కార్యాచరణ ప్రణాళికకు అవసరమయ్యే నివేదికలను శుక్రవారం సాయంత్రంలోగా అందజేయాలని దేవాదాయ, అటవీ, సర్వే అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాబోయే రెండు సంవత్సరాలలో శ్రీశైలం క్షేత్రాన్ని తిరుమల క్షేత్ర తరహాలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సంబంధిత అధికారులు సానుకూల దృక్పథంతో నివేదికలు తయారు చేసి ఇస్తే మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. గతంలో దేవాదాయ, అటవీ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన సర్వే నివేదికలను కూడా పొందుపరచాలని సర్వే అండ్ ల్యాండ్స్ ఏడి ఆదేశించారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన అటవీ విస్తీర్ణం, అటవీ సరిహద్దుల సర్వే, గజిట్ నోటిఫికేషన్, నందికొట్కూరు రిజర్వ్ ఫారెస్ట్, వన్యప్రాణుల నిషేధిత భూములు సంబంధిత వివరాలతో నివేదికలు అందజేయాలని డిఎఫ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైల దేవస్థానం ఆధీనంలో ఉన్న భూములు, అటవీ సరిహద్దుల నుండి రక్షణ గోడలు, తిరుమల తరహాలో శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి సంబంధించిన నివేదికలను అందజేయాలని శ్రీశైలం దేవస్థానం ఈవో చంద్రశేఖర్ ఆజాద్ ను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి గతంలో మంత్రుల కమిటీ సూచించిన అంశాలు, తయారు చేసిన నివేదికలను కూడా అందచేయాలన్నారు. సున్నిపెంట నుండి శ్రీశైలం వరకు 2.5 కిలోమీటర్ల ఐకానిక్ బ్రిడ్జి ఏర్పాటు ప్రతిపాదనలు, రహదారి విస్తరణ సంబంధించిన పనులు కూడా మాస్టర్ ప్లాన్ నివేదికలో పొందుపరుస్తామని కలెక్టర్ తెలిపారు.

# డాక్టర్ గంగన్న అందరికీ ఆదర్శప్రాయుడు.!

**-82 నెలలుగా అవ్వకు అండగా మానవత్వం చాటుకున్న డాక్టర్ గంగన్న.**
**-ప్రతి నెల 1000 రూపాయలు సమకూరుస్తున్న గ్రంథాలయ అధ్యాపకులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:
బంధాలు అనుబంధాలకు రక్త సంబంధాలకు విలువ కట్టె సమాజంలో ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకుంటే ఏ ఆదరణకు నోచుకోని నిరాశ్రయులకు వృద్ధులకు లోటుండదని పలువురు సమాజ సేవకుడు, ఆళ్లగడ్డ డిగ్రీ కళాశాల లైబ్రరీ అధ్యాపకులు, డాక్టర్ గంగన్న చేస్తున్న సేవలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేస్తున్న సంఘటన ఆళ్లగడ్డ నియోజకవర్గ కేంద్రంలో సంతరించుకుంది. ఈయన వృత్తి ఆళ్లగడ్డ డిగ్రీ కళాశాల గ్రంధాలయ అధ్యాపకులు. స్థానిక అళ్ళగడ్డ మండలంలోని ఓబులం పల్లె గ్రామ కాపురాస్తురాలిన షేక్ హుస్సేన్



బి 40 సంవత్సరాల క్రితం భర్తను మరియు బిడ్డను పోగొట్టుకొని నిలువ నీడ లేక తనకంటూ ఏ ఉపాధి అవకాశాలు లేక పూట కూడా గడవని స్థితిలో ఉన్నటువంటి ఆమెకు ఆళ్లగడ్డ పట్టణంలోని గ్రంధాలయ అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపల్ గారైనటువంటి డా : గంగన్న మరో సారి మానవతా దృక్పథం చాటుకున్నారు నేను నా కుటుంబం నా డబ్బు అని అనుకునే ఈ సమాజంలో జీవితం మీద ఆశలు వదులుకున్నటువంటి షైక్ హుస్సేన్ బి కి నిర్విరామంగాఅందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నినాదంతో గత 82 నెలలుగా తన సొంత డబ్బును ఇచ్చిన మాటను నెరవేర్చుకోవాలని సంకల్పంతో ప్రతి నెల 1000 రూపాయలు ఇవ్వడమే కాక నిత్యవసర వస్తువులు కూడా తనకు సమకూరుస్తూ తనకు పెద్ద దిక్కుగా ఉన్నటువంటి గంగన్న కుటుంబాన్నిఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదిస్తూ భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే ఆయనను పలువురు ఆదర్శంగా తీసుకొని నిరాశరీలకు అండగా నిలవాలన్నారు.

# వ్యవసాయాభివృద్ధి కోసమే సేంద్రియ ఎరువులు.

**-అన్నదాతల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం.**
**-వినూత్న ఆగ్రోటెక్ రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోండి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:
అన్నదాతలు నష్టపోకుండా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే వినూత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పి లక్ష్యమని మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, డిజిఎం రాజేష్ బాబు లు తెలిపారు. నంద్యాల జిల్లా కోయిలకుంట్ల మండల పరిధిలోని కలుగొట్ల గ్రామంలో వినూత్న ఆగ్రోటిక్ ఎల్.ఎల్.బి వారి ఆధ్వర్యంలో రైతు సోదరులకు సేంద్రియ ఎరువులు, సేంద్రియ వ్యవసాయంపైఅవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ అన్నదాతలు రేయి, పగలు శ్రమించి అప్పులు చేసి మరి పెట్టుబడులు పెట్టి పంటల దిగుబడులు రావాలని కోరుకుంటారన్నారు. కానీ రసాయన ఎరువుల ద్వారా అనుకున్న స్థాయిలో అధిక దిగుబడులు



సాధించడం కష్టమన్నారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమిలో భూసారం పెరిగి పంటలు అధిగ దిగుబడులు వస్తాయన్నారు. తద్వారా రైతన్నలు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు."వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" సంస్థ రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉభయ సభలు నేటికి వాయిదా

న్యూఢిల్లీ, అమరావతి, నవంబర్ 28ఆంధ్ర ప్రగతి ్: పార్లమెంట్ ఉభయసభల్లో వరుసగా మూడో రోజు కూడా రభస కొనసాగింది. అమెరికాలో అదానీ సంస్థపై కేసుకు సంబంధించి చర్చ చేపట్టాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. దాంతో ముందుగా ఉభయసభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలు పునఃప్రారంభమైన తర్వాత కూడా ఉభయసభల్లో సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో సభలు రెండు రేపటికి వాయిదాపడ్డాయి.
గురువారం ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారాలు చేశారు. వాయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకాగాంధీ వాద్రా, నాందేడ్ ఎంపీగా రవీంద్ర వసంత్‌రావు చవాన్ ప్రమాణం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆ తర్వాత ప్రతిపక్షాలు అదానీ అంశంపై చర్చకు పట్టబట్టడంతో రేపటికి వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా అదే పరిస్థితి నెలకొనడంతో రేపటికి వాయిదా పడింది.

## ప్రధాని మోడీ హత్యకు ప్లాన్ అంటూ ఫోన్ కాల్

**అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం**

న్యూఢిల్లీ, అమరావతి, నవంబర్ 28ఆంధ్ర ప్రగతి : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి. ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.

## కామేశ్వరి అమ్మవారికి బంగారు పూత కిరీటం బహుకరణ.





ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 28: మహానంది పుణ్యక్షేత్రంలో కొలువైన శ్రీ కామేశ్వరీ దేవిఅమ్మవారికి రూ.2.25 లక్షల బంగారు పూత గల కిరీటాన్ని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన భరత్ కుమార్ రెడ్డి, అనిత దంపతులు భక్తితో అందజేశారు. గురువారం స్వామి అమ్మవార్ల దర్శనార్థమే వచ్చిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా, ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి కి అందజేశారు. ఈవో దాతలను అభినందించి, స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు.

## మహానందీశ్వరుని సేవలో ఎమ్మెల్యే పూజలు.



ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 28:
మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, దంపతులు గురువారం దర్శించుకొని పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి.

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:
బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆళ్లగడ్డ రూరల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి పిలుపునిచ్చారు. గురువారం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఆవరణంలో సూపర్వైజర్ పార్వతి ఆధ్వర్యంలోఅంగన్వాడి కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడం వలన ఎన్నో అనార్థాలకు దారితీస్తుందన్నారు. బాల్య వివాహాలు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. ఎవరైనా బాల్య వివాహాలు చేసుకుంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. బాలికలకు



విద్యా,భద్రత, తదితర వాటిపై అవగాహన కల్పించాలని కోరారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి తోపాటు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముడి కర్మక్రియల్లో చంద్రబాబు



నారావారిపల్లె నవంబర్ 28ఆంధ్ర ప్రగతి :
ముఖ్యమంత్రి చంద్రబాబు తమ్ముడు నారా రామ్మూర్తినాయుడు కర్మక్రియలు నారావారిపల్లెలో పూర్తయ్యాయి. ఈ కార్యక్రమానికి చంద్రబాబు, నారా లోకేశ్, కుటుంబసభ్యులు, ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు.రామ్మూర్తినాయుడు కుమారుడు, సినీ నటుడు నారా రోహిత్ కర్మక్రియలను నిర్వహించారు. ఈనెల 16వ తేదీన రామ్మూర్తినాయుడు మృతి చెందారు. గుండె సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన%ౌ% హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించి కన్నుమూశారు.